క్లుప్తంగా

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

మోత్కూరు : కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, నాయకులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ్మ, అంజమ్మ, గుండు లక్ష్మి, సవేరా, అలివేలు, మమత, సావిత్రి, శ్రావణి పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

చౌటుప్పల్ : రాష్ట్ర బడ్జెట్‌లో దళితుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఊదరి శ్రీనివాస్, బక్క శ్రీనాథ్, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్, ఇప్ప వెంకటేశ్, నాగరాజు, దొనకొండ కృష్ణ, చెరుకు లింగస్వామి, గణేష్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, డీఈ రాములు, బస్ డిపో మేనేజర్ శ్రీనాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ లింగస్వామి, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ఉజ్జిని మంజుల, మురళి, దండ అరుణ్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యారంగానికి అన్యాయం



భువనగిరిటౌన్ : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరిటౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ, భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్ అన్నారు. శుక్రవారం స్థానిక భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు ఈర్ల కార్తీక్, సహాయ కార్యదర్శి ఎండీ సేహల్, భవానిశంకర్, సతీష్ ,మహేష్ , గౌతిక్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ :రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల వద్ద బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, నరేందర్, ఎసోఫ్, మణికంఠ రెడ్డి, బిందు, అశ్విత, మనోజ్, దుర్గ ప్రసాద్, సాయి, శివ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

భువనగిరి రూరల్ : గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, అన్నంపట్ల నాగమణి, మోటె ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేశ్, పాండాల మైసయ్య, నరాల చంద్రయ్య, ఏదునూరి వెంకటేశ్, కూకుట్ల కృష్ణ, బండి శ్రీను, దయ్యాల మల్లేశ్, బొల్లెపల్లి కిషన్, కొల్లూరి సిద్ధిరాజు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ : మండలంలోని చిత్తాపురం నుంచి వేములకొండ వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శుక్రవారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా చిత్తాపురం - వేములకొండ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, ఏటేల్లి నరసింహ, వల్లమల్ల కృష్ణ, కందుల భిక్షం, భూపతి రాములు,కందుల మచ్చగిరి, నిశాంత్, కృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం) : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. శుక్రవారం మండలంలోని కూరెళ్లలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి విఘ్నేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమమంలో తుమ్మలగూడెం యాదయ్య, రాములు, మర్రిపల్లి మల్లయ్య, సత్తయ్య, బీరయ్య పాల్గొన్నారు.

పంటల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లోని పత్తి, వరి పొలాలను శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ మండల సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.ఎల్లారెడ్డి, ఎరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనీల్ కుమార్, శాస్త్రవేత్త కె.మమత పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధ వీరులకు నివాళి

భువనగిరిటౌన్ : కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేష్, సామల రవీందర్, ఎండీ వాజీద్, సోమ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో శుక్రావారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్‌లో అమరులైన జవాన్ల చిత్రపటాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, ఉపాధ్యాయులు యోగేశ్వర్, రంగయ్య, సత్యనారాయణ, శంకర్ రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు శుక్రవారం సామాజిక కార్యకర్తలు, టీడీపీ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్గిల్‌లో అమరులైన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రాజేందర్ సింగ్, టీడీపీ మండల అధ్యక్షుడు మచ్చ నరసింహా గౌడ్, టౌన్ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్, సజ్జ శేషగిరిరావు, వల్లాల నరసింహ యాదవ్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : కార్గిల్ యుద్ధ వీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుండాల : మాజీ సైనికులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో..

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పట్టణంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద కార్గిల్‌లో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు.



యాదగిరిగుట్టరూరల్ : ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్తలు



యాదగిరిగుట్టరూరల్ : అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరిబాబు, కట్కూరి శ్రీకాంత్, మంజునాథ్, నవనీత్, సాయి, లింగస్వామి, యశ్వంత్, విక్రమ్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం

గుండాల : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో పని చేస్తున్న మాజీ సైనికులు చేకూరి నర్సింహ, అందె గంగాధర్‌లను శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌భాస్కర్ రెడ్డి, పడాల అంబదాస్, బండి యాదగిరి, సాయి తేజ, దార యాకస్వామి, గణేష్ పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మాతృదేవోభవ-పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్‌ను పురష్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. యువత రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుర్మేటి నవీన్, నోముల యాదగిరి, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, గోదాసు పృధ్వీరాజ్, గంగుల వెంకటరాజిరెడ్డి, నాగటి ఉపేందర్, ఎండీ అక్రం, వేముల సైదులు, మేడి రాజు, నోముల విష్ణు, ప్రవీన్, శివ, అక్కెనపల్లి సైదులు, శానగొండ మల్లికార్జున్, బోడ పవన్, ప్రహ్లాద పాల్గొన్నారు.



రామన్నపేట : రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

అంకెల గారడీలా రాష్ట్ర బడ్జెట్

యాదగిరిగుట్ట రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి దేవస్థానానికి, ఆలేరులోని జలాశయాలకు నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రి పనులు 99శాతం పూర్తి చేశారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, పట్టణ జనరల్ సెక్రటరీ పాపట్ల నరహరి, జిల్లా నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, నాయకులు గంజి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి మొండిచేయి

మోత్కూరు : రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి మొండిచేయి చూపించారని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య ఆరోపించారు. శుక్రవారం మోత్కూరు మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు రూ.370 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. నూలుపై 40శాతం సబ్సిడీ రావడం లేదన్నారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ది రాములు, జిల్లా సహాయ కార్యదర్శి పోచం కన్నయ్య, మండల అధ్యక్షులు వంగరి రాములు, నాయకులు జెల్ది సోమయ్య, చుంచు లక్ష్మయ్య, నర్సయ్య, పెండెం రాజారామ్, పసునూరి నారాయణ, రాజు, చంద్రమౌళి, మత్స్యగిరి, దశరథ, సత్యనారాయణ పలువురు చేనేత సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

భువనగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొల్ల మోదీరాందేవ్, నాయకులు గుండెబోయిన శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు 2శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి బీసీలకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 85 కోట్లు ఉన్న బీసీలకు రూ. 2,300 కోట్లు కేటాయించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్,మండల అధ్యక్షుడు జనగాం పాండు, సామాజికవేత్త బట్టు రాంచంద్రయ్య, కౌన్సిలర్ భరత్, మహేష్, శంకర్, నగేష్, చిన్న, రమాదేవి, ఉషారాణి, భాస్కర్, వినయ్, సుమన్ పాల్గొన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

ఆలేరురూరల్ : తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని శర్బనాపురం గ్రా మంలో శుక్రవారం సూదగాని ఎట్టన్న వర్ధంతిని నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏఒక్క రంగానికి నిధులు కేటాయించకపోవడం బాధకరమన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దూపటి వెంకటేష్, బుగ్గ నవీన్, సత్యరాజయ్య, రాజు, నర్సయ్య, శ్రీహరి, స్వామి, ఎర్రయ్య, పర్శరాములు, సిద్దులు పాల్గొన్నారు.

30న సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

రామన్నపేట : ఈ నెల 30న వలిగొండ మండల కేంద్రంలో సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నెలకొన్న ప్రజాసమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. పార్టీ మండల, గ్రామశాఖ కార్యదర్శులు తప్పక సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు, బొడ్డుపల్లి వెంకటేశం, బడుగు రమేష్, కూనూరు గణేష్, పల్లె సత్యం పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : సూదగాని ఎట్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎండీ జహంగీర్

చౌటుప్పల్‌కు సబ్ కోర్టు సాధించే వరకు పోరాడతాం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌కు సబ్ కోర్టు సాధించే వరకు పోరాడతామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నం. 50ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేపట్టిన నిరసన శుక్రవారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా న్యాయవాదులు కోర్టు ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. స్థానిక వలిగొండరోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాపోలు వేణు, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, నర్రి స్వామి, జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహ్మారెడ్డి, పరమేష్, తడక మోహన్, పిట్టల భిక్షమయ్య, భిక్షపతి, రవీందర్, బడుగు శ్రీకాంత్, ఖయ్యూంపాష, జంగయ్య, శ్రీకాంత్, శ్రీశైలం, రాఘవేందర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

సంక్షిప్త సమాచారం

కరపత్రం ఆవిష్కరణ

మోటకొండూర్: ఆగస్టు 9న ఢిల్లీలో చేపట్టనున్న మాదిగల మహాధర్నా కరపత్రాలను శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భైరపాక నాగరాజు, బొట్ల శ్రీనివాస్, వంగపల్లి చిరంజీవి, కొల్లూరి శ్రీకాంత్, బొట్ల పరమేష్ పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉంచాలని ప్రగతిశీల యువజన సంఘం అధ్యక్షుడు పగుడాల శివ అన్నారు. శుక్రవారం ప్రగతిశీల యువజనసంఘం ఆధ్వర్యంలో ఆస్పత్రి వైద్యసేవలు, వసతులపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, కె. సత్తయ్య, యాదయ్య, బాలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి శుక్రవారం అయిటిపాముల రవీంద్ర రూ. 20వేల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్ కు అందజేశారు. కార్యక్రమంలో గోవిందమ్మ, ఉపాధ్యాయులు వరమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించారని ఆరోపిస్తూ జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, లింగస్వామి, నరసింహ, గట్టు రాంరెడ్డి, పాల్గొన్నారు.

చెరువు శిఖం భూమి కబ్జాపై ఫిర్యాదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు శిఖం భూమి కబ్జాపై అఖిలపక్షం నాయకులు శుక్రవారం కలెక్టర్ హన్మంతు కే జెండగేను కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినవారిలో అఖిల పక్షం నాయకులు గడ్డం నర్సింహ, అవిశెట్టి అవిలుమల్లు, గుండగోని రామచంద్రు, బయ్యని రాజు, అన్నెపు వెంకట్, మరాఠి అంజయ్య, గడ్డం లక్ష్మయ్య, మల్లేష్, మనోహర్, బొల్లు యాదగిరి, బోడ శ్రీను, బండారు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన రేషన్ డీలర్లు

భువనగిరి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను శుక్రవారం ఢిల్లీలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు, నాగరాజు, ఆనంద్‌కుమార్, రాజయ్య, జక్కారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో జెడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పాఠశాలల విద్యార్థులకు బెస్ట్‌సేవా సొసైటీ ఆధ్వర్యంలో పీకే మెహర్ సహకారంతో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్‌సేవా సొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య, సొసైటీ చైర్మన్ కర్నాటి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్, చిల్ల ప్రేమలత, పిట్ట రాంరెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

రామన్నపేట : తన భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేసుకునే విషయంలో అధికారులు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన బోయిని అంజయ్య శుక్రవారం తన కుటుంబసభ్యులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వారంరోజుల్లో సర్వే చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

భువనగిరిటౌన్ : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్లలోని డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటారన్నా రు. ని ల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మ లేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తాయని ఇంటి పరిసరా లలో దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ రామాంజులరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.తులసి, హెచ్ఏ ఆర్.సునీత, ఆశ వర్కర్ కె.సంధ్యారాణి, జి. మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి ఈ.శ్రీనివాస్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్లు దంతూరి బాగ్యమ్మ, యమున, లక్ష్మి, కారోబార్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పరిసరాల పరిశుభ్రత పాటించాలి మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో మున్సిపల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి తొట్టిలలో ఉన్న నిల్వ నీటిని పారబోయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి తొట్లు, టైర్లలో నీరు నిలిచి ఉంటే దోమలు విస్తరించి మలేరియా, డెంగ్యీ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి, సూపర్‌వైజర్లు అరుంధతి, శ్రీదేవి, ఆరోగ్యకార్యకర్తలు లక్ష్మణ్ బాబు, లత, జానకి, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : ఇళ్లలో నిల్వ నీటిని పారబోస్తున్న మున్సిపల్ సిబ్బంది



భూదాన్‌పోచంపల్లి : ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భువనగిరి రూరల్ : పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో వీర మరణం పొందిన అమరవీరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జ్ జన్నెపల్లి శ్యాంసుందర్‌రెడ్డి, నాగు వినోద్ కుమార్, మాటూరి అనీల్ గౌడ్, దూసరి శ్రీకాంత్ గౌడ్, బుగ్గ దేవేందర్, క్యాసాని శ్రీనివాస్, వెంకటేశం, మట్ట అంజనేయులు, కొత్తపల్లి శేఖర్, బూర్గు మణికంట గౌడ్, సాధినేని ఉపెందర్, బబ్బూరి నరేష్, కంతం కిషోర్, వెంకటేశ్, పడమటి మాణిక్యం రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాశం భాస్కర్

బీజేపీని బలోపేతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ్య, దాసరి మల్లేశం అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బీజేపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్‌జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, చెరుకు వెంకటేశం, గణేశ్, రచ్చ సత్యనారాయణ, సుశీల, ప్రభాకర్, శ్రీనివాస్, లింగయ్య, సత్యం, సీత లక్ష్మణ్, అంబదాస్, జ్ఞానేశ్వర్, లింగస్వామి, సిద్ధు, వనం వెంకటేశం పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి : రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ అశోక్‌రెడ్డి, సురకంటి రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజు కాల బైరవ, రాముల యాదవ్, చొక్కారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన పెండింగ్‌క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని.. మీ సేవలో ఉన్న థంబ్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కార్మిక శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ తాహేర్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు సీతారాం, గౌస్, రాంచందర్, రవీందర్, రాజు, కృష్ణ, మోహన్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ లైన్‌మన్‌పై దాడి

భువనగిరి క్రైం: చనిపోయినవారి పేరున విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసిన ఓ వ్యక్తి జూనియర్ లైన్‌మన్‌పై దాడికి పాల్పడిన సంఘటన శుక్రవారం భువనగిరి పట్టణంలో చోటుచేసుకుంది. జలీల్‌పురకు చెందిన ఓ వ్యక్తి చనిపోయిన తన తండ్రి పేరున విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీనిని విద్యుత్ సేవా కేంద్రంలో ఆమోదించారు. తనకు వెంటనే మీటర్ ఇవ్వాల్సిందిగా జూనియర్ లైన్‌మన్‌పై ఒత్తిడి చేశాడు. అనుమానం వచ్చిన లైన్‌మన్ విచారణ చేయగా.. చనిపోయిన వ్యక్తి పేరు మీద దరఖాస్తు చేశాడని తెలుసుకుని మీటర్ ఇవ్వడానికి నిరాకరించాడు. దీంతో ఆ వ్యక్తి లైన్‌మన్‌పై దాడికి పాల్పడ్డాడు. విద్యుత్ ఉద్యోగులు పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడానికి వెళ్లగా స్థానిక నాయకులు వివాదాన్ని సద్దుమణిగించారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టాల్సిందిగా విద్యుత్ డీఈ అధికారులకు సూచించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మిర్యాల రామకృష్ణ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని 1999–2000బ్యాచ్ పూర్వ విద్యార్థులు పరామర్శించి రూ. 2లక్షలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రమ్మరవీదర్‌రెడ్డి రూ .25వేలు, 1993 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ. 15వేలు, 1998–99బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు రూ. 28వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అప్పం గోఝెల్, తాటి ఉపేంద్రనాథ్, మహేంద్ర, శ్రవన్‌కుమార్, కట్ట రాంరెడ్డి, దోమలపల్లి లక్ష్మ న్, బడుగు అనిత, పున్న సునీత, వడ్డెపల్లి రజిత, కె.నర్సిరెడ్డి, దాడి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాకి పోశయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఊట్ల భిక్షం, సంపతి రాజిరెడ్డి, నర్సింహ చారి, ఊట్ల రవి, పరశురాములు, సత్యనారాయణ, వీరస్వామి, అశోక్, అంజయ్య, సోమయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన నరేంద్ర చారి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని బాల్య స్నేహితులు సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.21 వేలు అందజేశారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోదుల వెంకులు భార్య రాజమ్మ, మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన అల్మాసిపేట గణేష్ భార్య మాధవిలకు రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 15వేల చొప్పున ట్రస్టు సెక్రటరీ ఎంఏ.ఖయ్యూం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, నాయకులు ఊదరి యాదయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, భగవంత్‌రెడ్డి, ఎర్రగుంట వెంకటేశం, గర్రం మోహన్‌రెడ్డి, నర్సింహ్మ, అశోక్, సంతోష్, మురళి, శంకర్, వాసుదేవ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అన్నెపువాడకు చెందిన గంగదేవి కృష్ణవేణి కాలేయ వ్యాధితో బాధపడుతుంది. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు దాతలు, సభ్యులు రూ.38 వేల సమకూర్చి శుక్రవారం బాధితురాలి అత్త చంద్రకళకు అందజేశారు . ఈ కార్యక్రమంలో మొరిగాల శ్రీనివాస్, దంతూరి కృష్ణ, సోంబాబు, వెంకన్న, రామచంద్రు గౌడ్, వెంకట్‌రెడ్డి, జనార్దన్, శ్రావణ్‌కుమార్, స్వామి, బండారు ప్రసాద్, శ్రీధర్, సాయి, సతీష్, నర్సింహ, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పాసుపుస్తకాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : మోత్కూరు మండలం మసిపట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని ఎకరం 28 గుంటల భూమిలో కబ్జా లో ఉన్న దళితులకు పాసుపుస్తకాలను ఇప్పించాలని కోరుతూ దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతు కే. జండగే కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మల్లయ్య, గురిజాల వెంకటయ్య, గందమల్ల కిష్టయ్య, నకిరేకంటి రాం నర్సయ్య, పొన్న బోయిన అంజయ్య, గందమల్ల యాదమ్మ, గందమల్ల ఎల్లమ్మ, ముప్పాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీరా కిషన్ నాయక్ విమర్శించారు. చేవేళ్ల బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రకటించిన గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో భాక్య నరేష్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.